సాక్షి అనంతపురం

శుక్రవారం । 6 । అక్టోబర్ । 2023



టన్ను చీనీ రూ.20 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.20 వేలు పలికాయి.



కిలో టమాట రూ.9

అనంతపురం శివారు కక్కలపల్లి మండీలో గురువారం కిలో టమాట గరిష్టంగా రూ.9, కనిష్టంగా రూ.4, సరాసరిన రూ.6 ప్రకారం ధర పలికాయి.

గరిష్టం/కనిష్టం
35.8°/22.6°

జిల్లా అంతటా గురువారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది. గంటకు 8 నుంచి 10 కి.మీ వేగంతో గాలి వీచింది.

న్యూస్‌రీల్

ట్రాక్టర్‌నగర్‌లో ఎస్‌డీఎఫ్ ట్రైనింగ్ అకాడమీ



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

గార్లదిన్నె: తమిళనాడు రాష్ట్రం రాణిపేటలోని సమీ డ్యూజ్ ఫర్ (ఎస్‌డీఎఫ్) ట్రైనింగ్ అకాడమీతో మండల పరిధిలోని దక్షిణ వ్యవసాయ క్షేత్ర యంత్ర పరికరాల శిక్షణ, పరీక్షణ సంస్థ (ట్రాక్టర్ నగర్) ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ మురారీ నాందెడే పేర్కొన్నారు. ఒప్పంద పత్రాలను గురువారం ట్రాక్టర్‌నగర్‌లో మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యంత్ర పరికరాల ద్వారా రైతులకు శిక్షణ, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.ఆ కంపెనీ ద్వారా తయారు చేసిన పరికరాలు ఇకపై ట్రాక్టర్ నగర్ సంస్థలో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ వ్యవసాయ ఇంజినీర్ కమలాభాయి తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా



అనంతపురం అగ్రికల్చర్: జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఈ నెల 7వ తేదీ ఉదయం 10.30 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్లు, 'కిమ్స్'సవీరాలో రిజిస్టర్డ్ నర్స్, ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగానికి 30 ఏళ్లలోపు వయస్సు ఉండి ఎంబీఏ లేదా ఎంసీఏ కోర్సు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. సవీరా హాస్పిటల్‌లో ఉద్యోగాలకు 19 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు ఉండి జీఎన్‌ఎం లేదా బీఎస్సీ నర్సింగ్, డిప్లొమా ఫార్మసీ కోర్సు పూర్తి చేసిన వారు అర్హులన్నారు. విద్యార్హత, ఇతర ధ్రువీకరణ పత్రాలతో 7వ తేదీ ఉదయం 10.30కు అనంతపురం కోర్టు రోడ్డులోని తమ కార్యాలయానికి రావాలని సూచించారు.

అనుమానం పెనుభూతమై

- భర్త చేతిలో భార్య హతం



అంజలి (ఫైల్)

బెళుగుప్ప: అనుమానం పెనుభూతమైంది. ఓ వివాహిత ప్రాణాలు తీసింది. భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైన ఘటన మండలంలోని గంగవరం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ రామకృష్ణయ్య తెలిపిన మేరకు.. గుంతకల్లు పట్టణానికి చెందిన ఉసేనమ్మ, వెంకటేశులు రెండో కుమార్తె అంజలి(25)కి, గంగవరం గ్రామానికి చెందిన రమేష్‌తో 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ దంపతులకు ఏడు సంవత్సరాల కుమార్తె ధరణి, ఐదేళ్ల కుమారుడు లోకేష్ ఉన్నారు. కాగా, తన కోరిక తీర్చాలంటూ గంగవరం గ్రామానికి చెందిన ఓబులేసు కొంత కాలంగా అంజలిని వేధిస్తున్నాడు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం కూలి పనుల నిమిత్తం వెళ్లి రాత్రికి ఇంటికి వచ్చిన రమేష్‌కు ఇంట్లో ఓబులేసు కనిపించాడు. రమేష్‌ను చూసిన వెంటనే పారిపోయాడు. దీంతో అంజలికి, భర్తకు మధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన రమేష్ కట్టెతో ఆమె తలపై బాదడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారంతో గురువారం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

సెల్లు.. బాల్యానికి చిల్లు!

- పిల్లలు.. మొబైల్ ఫోన్లకు బానిసలు
- శాపంగా మారుతున్న తల్లిదండ్రుల గారాబం
- గంటల తరబడి అలవాటుతో అనేక సమస్యలు
- మానసిక ఎదుగుదలకు తీవ్ర ఆటంకం
- చిన్న వయసులోనే నరాలు, కళ్ల జబ్బులతో సతమతం



అనంతపురం జిల్లా జనాభా	22.41 లక్షలు
శ్రీ సత్యసాయి జిల్లా జనాభా	18.40 లక్షలు
ఉమ్మడి జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లల జనాభా	4.50 లక్షలు
రెండు జిల్లాల్లో స్మార్ట్ ఫోన్లు	18 లక్షల వరకు
స్మార్ట్ ఫోన్ కలిగిన చిన్నారులు	సుమారు 1.20 లక్షల పైనే

- అనంతపురంలోని ఓ ప్రముఖ ఆస్పత్రికి ఇటీవల ఓ వ్యక్తి తన ఐదేళ్ల కుమారుడిని తీసుకొచ్చారు. పిల్లాడికి కళ్లు నొప్పి పుడుతున్నాయని, ఒక్కోసారి ఎలా పడితే అలా ప్రవర్తిస్తున్నాడని వివరించాడు. సెల్‌ఫోన్‌లో ఎక్కువగా వీడియోగేమ్స్ ఆడుతుంటాడని తెలిపాడు. బాలుడిని పరీక్షించిన వైద్యులు.. సెల్‌ఫోన్ అతి వినియోగంతోనే సమస్య తలెత్తినట్లు నిర్ధారించారు. సెల్ ఫోన్‌ను ఇకపై ఇవ్వొద్దని జాగ్రత్తలు చెప్పి పంపారు.
- కదిరి పట్టణంలోని అడపాల వీధికి చెందిన సుదర్శన్‌కు రెండేళ్ల కుమార్తె ఉంది. అన్నం తినాలంటే పాపకు సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందే. లేకుంటే గంట సేపు మారాం చేసేస్తుంది. మొబైల్ చేతికొచ్చే వరకూ ఏడుస్తూనే ఉంటుంది. తాము ఏం చెప్పినా వినదని సెల్‌ఫోన్‌లో ఏవైనా వీడియోలు చూపించే వరకూ తన కుమార్తె భోజనం తినదని తండ్రి సుదర్శన్ చెబుతున్నాడు.

సాక్షి ప్రతినిధి, అనంతపురం: ఎదగాల్సిన బాల్యం ఆగిపోతోంది. నడక చేర్చుకుని నాలుగడుగులు కూడా వేయక ముందే సవాళ్లు ఎదుర్కొంటోంది. ఐదేళ్ల లోపు చిన్నారులు అరచేతిలో పట్టే పరికరంలోనే బంధీగా మారిపోతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పుడు లక్షలాది మంది చిన్నారులు మొబైల్‌కు బానిసలై సవాలక్ష సవాళ్లు ఎదుర్కొంటున్నారు.

తల్లిదండ్రుల గారాబమే శాపం!

కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ ఫోన్ అవసరం ఏమిటో తెలిసిందే. కానీ వీటి అవసరమే లేని చిన్నారులకు అలవాటు చేసి లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 70 శాతం మందికి ఆండ్రాయిడ్ ఫోన్‌తో పరిచయం ఏర్పడింది. మారాం చేస్తున్నాడు కదా అని తల్లిదండ్రులు అలవాటు చేస్తున్నారు. కొన్ని రోజులకు అది లేకపోతే అన్నం తినే పరిస్థితి లేదు. కొన్నిరోజుల్లోనే ఈ వ్యసనం రకరకాల అనర్థాలకు దారి తీస్తున్నట్లు ఢిల్లీ ఎయిమ్స్‌కు చెందిన న్యూరో వైద్యుల బృందం ఇటీవల వెల్లడించింది. చిన్నారుల ఎదుగుదలలో మొబైల్ అలవాటు తీవ్ర ప్రతికూలతలు చూపిస్తున్నట్టు తేలింది. ముఖ్యంగా కరోనా అనంతరం చిన్నారుల్లో ప్రతికూల ప్రభావం ఎక్కువైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.

చిన్న వయసులోనే అనేక సమస్యలు..

మొబైల్ వ్యసనంతో పిల్లలు వివిధ రకాల జబ్బుల బారిన పడుతున్నారు. కంటికి సంబంధించిన సమస్యలు తలెత్తుతున్నాయి. చిన్న వయసులోనే అటెన్షన్ డెఫిషిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) బారిన పడుతున్నారు. ఇది నరాల అభివృద్ధి ప్రతిబంధకాల్లో ఒకటి. దీని వల్ల అనేక నష్టాలు సంభవిస్తాయి.

- ఈ జబ్బు బాల్యంలో మొదలై యుక్త వయసు వరకూ ఉంటుంది.
- ఏడీహెచ్‌డీ సోకిన చిన్నారులు దేనిపైన కూడా శ్రద్ధ వహించలేరు.
- తోటి పిల్లలతో సరిగా ప్రవర్తించలేక పోతుంటారు.
- పిలిచినా వినకపోవడం, చెప్పినవి వెంటనే మర్చిపోవడం కూడా జరుగుతుంటాయి.
- అతిగా మాట్లాడటం, అర్థం చేసుకోలేకపోవడం ప్రధానంగా ఉంటాయి.
- ఎక్కువ రిస్క్ తీసుకుంటారు. వారిని అదుపు చేయడం కష్టం.
- ఈ వ్యాధికి అనేక కారణాలున్నా.. మొబైల్ వ్యసనం తీవ్ర ప్రభావం చూపుతున్నట్టు తేలింది
- ఏడీహెచ్‌డీతో పాటు చూపు మందగింపు, నరాల బలహీనతలు చోటు చేసుకుంటున్నాయి.


తల్లిదండ్రులు తప్పు చేస్తున్నారు



చాలామంది తల్లిదండ్రులు మొండి స్వభావం ఉన్న లేదా మారాం చేసే వాళ్లకు సెల్ ఫోన్ ఆటవస్తువులా ఇచ్చి తప్పు చేస్తున్నారు. పిల్లలు బానిసలై మిగతా కోణాల్లో ఎదగలేరు. చదువులోనూ వెనుకబడిపోతారు. సెల్‌ఫోన్ అనేది చిన్నపిల్లల ఎదుగుదలకు పెద్ద ప్రతిబంధకం అనేది తల్లిదండ్రులు తెలుసుకోవాలి.

– డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్, మానసిక వైద్యనిపుణులు

పాగగొట్టంలో ఇరుక్కుని వ్యక్తి మృతి



పాగ గొట్టంలో ఇరుక్కుపోయి మృతి చెందిన గంగాధర నాయక్

గోరంట్ల: మండల పరిధిలోని చొండూరివాండ్లపల్లికి చెందిన గంగాధరనాయక్ (52) అనే వ్యక్తి ఇంట్లో అమర్చిన పాగ గొట్టంలో ఇరుక్కుపోయి ఊపిరి ఆడక మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలమేరకు.. గంగాధర్‌నాయక్ ఈనెల 1వ తేదీ నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు గోరంట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే .. చొండూరివాండ్లపల్లికే చెందిన పురుషోత్తం చాలా రోజుల క్రితమే బెంగళూరుకు వెళ్లిపోవడంతో వాళ్ల ఇల్లు ఖాళీగానే ఉంది. ప్రస్తుతం ఆ ఇంట్లో గుజిరీ సామాన్లను ఉంచారు. ఈ నేపథ్యంలోనే పురుషోత్తం ఇంటి నుంచి దుర్వాసన రావడంతో గ్రామస్తులు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించగా పొగగొట్టంలో ఇరుక్కుపోయిన మృతదేహం గుర్తించి వెలికితీశారు. ఆ మృతదేహం గంగాధర్‌నాయక్‌దిగా పోలీసులు గుర్తించారు. కాగా... మద్యానికి బానిసైన గంగాధరనాయక్ ఇంట్లో ఉన్న గుజిరీ సామానును దొంగిలించేందుకు ప్రయత్నించి చనిపోయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

అన్నదాతలకు అండగా ఉందాం

- బ్యాంకర్ల ఒత్తిళ్ల నుంచి ఉపశమనం కలిగిద్దాం
- రైతన్నలను కష్టపెడితే సీఎం జగన్ సహించరు
- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ
- సజావుగా స్థాయీ సంఘ సమావేశాలు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, చిత్రంలో జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓ కేతన్‌గార్గ్

అనంతపురం సిటీ: 'అన్నదాతలకు ధైర్యం చెబుదాం .. వారికి అండగా ఉందాం' అని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉమ్మడి జిల్లా పరిషత్ స్థాయీ సంఘాలు–1, 7 (ఆర్థిక, ప్రణాళిక/ఇంజినీరింగ్/వ్యవసాయ, అనుబంధ శాఖలు) సమావేశాలు సజావుగా జరిగాయి. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా లేపాక్షి, గుమ్మఘట్ట, రొళ్ల జెడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులరెడ్డి, మహేశ్, అనంతరాజు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో చాలా మంది రైతులు పంటలు సాగు చేయలేకపోయారన్నారు. అరకొరగా సాగు చేసిన పంటలు కూడా వర్షాభావం, చీడపీడలతో దెబ్బతింటున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయి, ఆందోళనలో ఉండగా, పంటల సాగుకు చేసిన అప్పులు కట్టాల్సిందేనంటూ బ్యాంకర్లు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. కొన్ని చోట్ల వ్యవసాయం కోసం తీసుకున్న ట్రాక్టర్లను వేలం వేస్తామని, కేసులు పెడతామంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకర్ల బారి నుంచి రైతులను కాపాడాలని కోరారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. అన్నదాతల సంక్షేమంపై సీఎం జగన్ చాలా స్పష్టతతో ఉన్నారన్నారు. రైతులను ఎవరైనా పీడించినా, ఒత్తిడి తెచ్చినా, బెదిరించినా ముఖ్యమంత్రి సహించరన్నారు. ఈ విషయం క్షేత్రస్థాయిలోని రైతులకు తెలియజేద్దామన్నారు.

'అమూల్' డెయిరీలు ఏర్పాటు చేయండి

అమూల్ పాల డెయిరీల ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాధాన్యం ఇస్తున్నారని, అందువల్ల జిల్లాలో డెయిరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని కుందుర్పి జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు సర్పంచులు, ఎంపీపీలు కొన్ని చోట్ల తీర్మాన కాపీలు ఇవ్వడం లేదని, అవి లేనిదే పనులు ప్రారంభించడానికి వీల్లేదంటూ ఇంజినీరింగ్ అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారని విడపనకల్లు జెడ్పీటీసీ హనుమంతు, రొళ్ల జెడ్పీటీసీ అనంతరాజు సమావేశంలో ప్రస్తావించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులకు సిమెంట్, ఇసుక కొరత సమస్యగా మారిందన్నారు. చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ .. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన పనులు ప్రారంభించకపోతే పక్క మండలాలకు మళ్లించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పని విలువ రూ.5 లక్షలలోపైతే నామినేషన్, ఆపై మొత్తానికైతే టెండర్ల పద్ధతిలో పనులు కేటాయిస్తామని పీఆర్, ఆర్‌డబ్ల్యూ ఎస్‌ఈలు తెలిపారు.

మున్సిపాలిటీల బకాయిలు చెల్లించకపోతే ఎలా?

శ్రీరామరెడ్డి, శ్రీసత్యసాయి పథకాల నుంచి తాగునీటిని మున్సిపాలిటీలకు సరఫరా చేస్తే అందుకు సంబంధించిన పన్నులు జెడ్పీకి చెల్లించకపోతే ఎలాగని చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అసహనం వ్యక్తం చేశారు. మొత్తం రూ.80.57 కోట్లు బకాయిలు రావాల్సి ఉందన్నారు. హిందూపురం మున్సిపాలిటీ నుంచి రూ.38.48 కోట్లు, తాడిపత్రి నుంచి రూ.22.85 కోట్లు, కళ్యాణదుర్గం నుంచి రూ.13.27 కోట్లు, మడకశిర నుంచి రూ.2.29 కోట్లు, గుత్తి–రూ.36.8 కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఏకపక్షంగా జెడ్పీకి రావాల్సిన నీటి పన్నును మళ్లించుకోవడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బకాయిల వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అంతకు ముందు ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు.

బ్యాంకర్ల తీరుపై గరంగరం

స్థాయీ సంఘం–3 సమావేశానికి అధ్యక్షుడు తాడిమర్రి సుధాకర్‌రెడ్డి (ధర్మవరం జెడ్పీటీసీ) రాకపోవడంతో గుమ్మఘట్ట జెడ్పీటీసీ సభ్యుడు మహేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఇన్‌చార్జ్ సీఈఓ కేతన్‌గార్గ్ చర్చ ప్రారంభించారు. బ్యాంకర్ల తీరును సభ్యులందరూ తప్పుబట్టారు. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. ఈ–క్రాప్, ఈకేవైసీ నమోదుకు సంబంధించిన గడువు మరింత పెంచాలని, లేకపోతే రైతులు నష్టపోతారని సమావేశం దృష్టికి తెచ్చారు. జిల్లాలో 97 శాతం ఈకేవైసీ ప్రక్రియ పూర్తయిందని సీఈఓ కేతన్‌గార్గ్ తెలిపారు. మిగిలిన మూడు శాతం కూడా త్వరలో పూర్తవుతుందని, రైతులు త్వరపడేలా ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని కోరారు.

బెట్టింగ్ రాయుళ్ల భరతం పట్టండి

- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం క్రైం: బెట్టింగ్ రాయుళ్ల భరతం పట్టాలని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. జిల్లా పోలీసులకు గురువారం ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. బెట్టింగ్ ఆడే వారిపై నిఘా ఉంచాలని సూచించారు. ఐసీసీ వరల్డ్‌కప్– 2023 నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. బుకీల ఆట కట్టించాలని సూచించారు. ప్రత్యేక పోలీసు బృందాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. యువతను, అమాయకులను టార్గెట్‌గా చేసుకుని దందాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించరాదన్నారు. మాయగాళ్ల చేతిలో పడి యువత జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రుల కష్టంతో ఇన్నాళ్ల జీవితాలను నెట్టుకొచ్చిన యువత ప్రయోజకులై తల్లిదండ్రులు గర్వించేస్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎక్కడైనా బెట్టింగ్ ఆడుతుంటే నేరుగా తన 9440796800 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

నకిలీ ఏజెంట్లపై సమాచారమివ్వండి

- 08554- 275333 నంబర్ ఏర్పాటు

విదేశాలకు వెళ్లే వారు ఏజెంట్ల మోసాలకు గురి కాకుండా అడ్డుకట్ట వేసేందుకు ఎస్పీ కసరత్తు చేస్తున్నారు. ఏజెంట్లను సంప్రదించే ముందు ఆ ఏజెన్సీ సక్రమమైనదా, కాదా అని నిర్ధారించుకోవడం కోసం విచారణ నిమిత్తం 08554 275333 నంబరులో సంప్రదించాలని సూచించారు. మోసపోయి గల్ఫ్ దేశాల్లో ఇబ్బంది పడుతున్న వారు సాయం కోసం 'మదద్' వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఇతర దేశాలకు అక్రమ పద్ధతిలో వెళ్లడం నేరమని ఆయన తెలిపారు. అక్రమ ఏజెంట్ల గురించి తెలిస్తే తన నంబర్ 9440796800కు సమాచారం తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. దొంగ విధానాల్లో గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు ఆ దేశ వీసా నియమ నిబంధనల గురించి సరైన అవగాహన లేక జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గృహ కార్మికులుగా, ఉపాధి, ఇంటి పనిమనిషిగా వెళ్లదలుచుకున్నవారు వర్క్ వీసా లేదా ఎంప్లాయిమెంట్ వీసాపై మాత్రమే వెళ్లాలని పేర్కొన్నారు.

8న సెమీ ఫైనల్స్



ఢిల్లీ, ఛత్తీస్‌ఘడ్ జట్ల మధ్య మ్యాచ్ దృశ్యం

అనంతపురం: ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సబ్ జూనియర్ బాలుర జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్– 2023 పోటీల్లో భాగంగా ఈ నెల 8న సెమీ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మధ్యప్రదేశ్, అసోం, బిహార్, ఢిల్లీ జట్లు సెమీస్‌కు చేరుకున్నాయి. ఇక.. గురువారం జరిగిన జమ్మూ –డామన్ మ్యాచ్‌లో జమ్మూ 11–0తో విజయదుందుభి మోగించింది. ఢిల్లీ–ఛత్తీస్‌ఘడ్ మ్యాచ్‌లో ఢిల్లీ 7–0తో జయకేతనం ఎగురవేసింది. మధ్యప్రదేశ్–ఛండీగఢ్ మ్యాచ్‌ల్లో మధ్యప్రదేశ్ 5 గోల్స్ సాధించి విజయం సాధించింది. రాజస్థాన్– లడఖ్ మ్యాచ్‌లో రాజస్థాన్ 7–0తో ఘన విజయాన్ని నమోదు చేసింది.

పాడి రైతులకు ప్రోత్సాహక రాయితీలు



మాట్లాడుతున్న పశుశాఖ జేడీ డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం



హాజరైన అధికారులు, పాడి రైతులు, జీవాల కాపర్లు

అనంతపురం అగ్రికల్చర్: జాతీయ పశుసంపద మిషన్ (ఎన్‌ఎల్‌ఎం) పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాడి రైతులకు ప్రోత్సాహక రాయితీలు అందిస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం స్థానిక చెరువుకట్ట సమీపంలో ఉన్న షిర్డీసాయి కల్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జేడీ మాట్లాడుతూ అర్హత కలిగిన పాడి రైతులు, కాపర్లు, నిరుద్యోగ యువత గొర్రెలు, మేకలు, కోళ్ల యూనిట్లతో పాటు పశుగ్రాస ఉత్పత్తులు చేసే కుటీర పరిశ్రమల్లాంటి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ.20 లక్షల నుంచి రూ. కోటి విలువ చేసే యూనిట్ల వరకూ అవకాశం ఉందన్నారు. 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. 10 శాతం లబ్ధిదారులు భరిస్తే, 40 శాతం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఉంటుందన్నారు. 50 శాతం రాయితీ రూపంలో లబ్ధి చేకూరుతుందన్నారు. స్వయం ఉపాధితో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించి ఆర్థిక సాధికారత సాధించాలనే ఆశయంతో పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందన్నారు. వివరాలకు 83282 05176, 97013 86690 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘాల సమాఖ్య త్రీమెన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పసుపుల నరసింహగౌడ్, అగ్రిబోర్డు జిల్లా చైర్మన్ టి.రాజశేఖర్ రెడ్డి, ఎల్‌డీఎం సత్యరాజా, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రమణ, డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ టి.సుధాకర్ ఉన్నారు.

హెచ్చెల్సీకి 16.097 టీఎంసీలే

- తుంగభద్ర బోర్డు సమావేశంలో నిర్ణయం
- వర్షాభావ పరిస్థితులతో తగ్గిన నీటి కేటాయింపులు
- ఈ ఏడాది ఆయకట్టుకు సాగునీరు లేనట్టే!

అనంతపురం సెంట్రల్: జిల్లా ఆయకట్టు రైతులకు తుంగభద్రమ్మ నిరాశే మిగిల్చింది. డ్యాం నుంచి ఈ ఏడాది హెచ్చెల్సీకి 16.097 టీఎంసీలు మాత్రమే రానున్నాయి. గురువారం తుంగభద్ర జలాశయం వద్ద బోర్డు సమావేశం జరిగింది. టీబీ బోర్డు ఎస్‌ఈ శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హెచ్చెల్సీ ఎస్‌ఈ రాజశేఖర్, గద్వాల ఎస్‌ఈ శ్రీనివాసరావు, హెచ్చెల్సీ ఈఈ రమణారెడ్డి, ఎల్‌ఎల్‌సీ ఈఈ నీలకంఠారెడ్డి, కర్నూలు ఎస్‌ఈ శేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తొలుత నిర్ణయించిన 26.828 టీఎంసీల నుంచి 16.097 టీఎంసీలకు కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

తీవ్ర వర్షాభావ పరిస్థితులు..

జలాశయంలో 175 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని బోర్డు మొదటి సమావేశంలో అంచనా వేశారు. దామాషా ప్రకారం హెచ్చెల్సీకి 26.828 టీఎంసీలు వస్తాయని లెక్కలు తేల్చారు. అయితే ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో జలాశయానికి వరద రాలేదు. సాధారణంగా ఆగస్టులో భారీ వర్షాలు కురిసేవి. ఈ సారి ఆ పరిస్థితి లేకపోయింది. ఫలితంగా జలాశయం నీటిమట్టం భారీగా పడిపోయింది. ఇప్పటికే 53.213 టీఎంసీలకు నీటిమట్టం పడిపోయింది. జలాశయంలోకి ఇన్‌ఫ్లో 3,935 క్యూసెక్కులుగా ఉండగా 9,556 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదవుతోంది.

ఆయకట్టు పరిస్థితి ఆందోళనకరం..

హెచ్చెల్సీకి 16.097 టీఎంసీలు మాత్రమే రానుండడంతో ఆయకట్టు పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. వచ్చే నీటిలో 10 టీఎంసీలు తాగునీటి అవసరాలకు కేటాయించాల్సి ఉంటుంది. మిగిలిన



6.097 టీఎంసీలు చెరువులు, ఆయకట్టుకు విడుదల చేయనున్నారు. తుంగభద్ర నుంచి ఇప్పటికే 8.55 టీఎంసీల నీరు విడుదలయ్యాయి. ఇక మిగిలింది 7.547 టీఎంసీలు మాత్రమే. ఈ నేపథ్యంలో ఆయకట్టు కన్నా తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు హెచ్చెల్సీ ఎస్‌ఈ ఎస్. రాజశేఖర్ తెలిపారు. నవంబర్ 10 వరకూ ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో తుంగభద్ర జలాలు వస్తాయని, ఆ తర్వాత వచ్చే పరిస్థితి లేదన్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలసిన ఎంపీ రంగయ్య



ఢిల్లీలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఎంపీ రంగయ్య

అనంతపురం కార్పొరేషన్: ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



మృతుడు రామకృష్ణ

తాడిపత్రి అర్బన్: విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందాడు. యాడికి మండలం రాయలచెరువుకు చెందిన సూర్యనారాయణ, కాంతమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. వీరి కుమారుడు రామకృష్ణ (25) భవన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. గురువారం తాడిపత్రిలోని నందలపాడులో నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లో సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టి తీస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
అనంతపురం జిల్లాలోని హిందూపురం, గోరంట్ల, పెనుకొండ మరియు ధర్మవరం లో పనిచేయుటకు Two Wheeler Collection Executives కావలెను.
Qul: ఇంటర్ / ఏదైనా డిగ్రీ.
Salary + Incentive+Allowance
7981805671

రబ్బరు బాట... ప్రగతికి పెద్దపీట

- జేఎన్‌టీయూలో వినూత్న పరిశోధనలు
- సహజ రబ్బరు వినియోగంతో రహదారుల నిర్మాణం దిశగా ప్రయోగాలు
- దీర్ఘకాలం మన్నికయ్యే రహదారుల ఏర్పాటుకు దోహదం
- నాలుగేళ్ల పరిశోధన ప్రాజెక్ట్‌కు రూ.1.75 కోట్ల కేటాయింపు
- తొలి విడత నిధులు మంజూరు చేసిన భారత రహదారుల మంత్రిత్వశాఖ



జేఎన్‌టీయూలో పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన పాలిమర్ మోడిఫైడ్ తారు

అనంతపురం: తక్కువ ఖర్చుతో దీర్ఘకాలం మన్నిక వచ్చేలా తారురోడ్డు నిర్మాణంపై జేఎన్‌టీయూ (ఏ)లో ప్రయోగాలు ఊపందుకున్నాయి. వర్సిటీలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఏడాదిగా సాగుతున్న సహజ రబ్బరు, తారు సమ్మిళితం చేసి రహదారుల నిర్మాణానికి సంబంధించి విస్తృత పరిశోధనలు ఓ కొలిక్కి వచ్చాయి. ఇందుకు సంబంధించి భారత రహదారుల మంత్రిత్వ శాఖ రూ.1,75,23,000ను కేటాయించగా, ఇప్పటికే తొలి విడత నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో జేఎన్‌టీయూ(ఏ) సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేసి, ప్రయోగాలు ముమ్మరం చేశారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రబ్బరు రోడ్ల నిర్మాణం స్థితిగతుపై అంచనా వేసి భారత రహదారుల శాఖకు నివేదిక ఇవ్వనున్నారు. ఈ నివేదికకు ఆమోదం పొందిన వెంటనే రబ్బరు రోడ్లు అందుబాటులోకి రానున్నాయి.

కలకాలం మన్నిక

సహజ రబ్బరుతో కూడిన పాలిమర్ మోడిఫైడ్ ఏజెంట్ అనే పదార్థం తారులో మిశ్రమం చేస్తే దీర్ఘకాలం మన్నిక వస్తుందని పరిశోధనల్లో జేఎన్‌టీయూ అధికారులు నిర్ధారించారు. ఇదే అంశాన్ని భారత రహదారుల మంత్రిత్వ శాఖకు నివేదించడంతో పూర్తి స్థాయి పరిశోధనలకు అనుమతులు జారీ అయ్యాయి. దీంతో సహజ రబ్బరులోకి కొన్ని రకాల కెమికల్స్‌ను కలపడం ద్వారా ఎక్కువ కాలం దృఢంగా ఉంటుందనే విస్తృత ప్రయోగాలు సాగుతున్నాయి.

15 రకాల పరీక్షలు నిర్వహిస్తాం

రోడ్ల నిర్మాణానికి పాలిమర్ మోడిఫైడ్ ఏజెంట్, తారు మిశ్రమం ఎలా దోహదపడుతుందనే అంశంపై మూడేళ్లుగా పరిశోధనలు సాగుతున్నాయి. మొత్తం 15 రకాల పరీక్షలు నిర్వహించనున్నాం. దక్షిణ భారతదేశంలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. ఈ ప్రాంత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ మిశ్రమంతో రోడ్ల నిర్మాణం చేపడితే ఎన్ని రోజుల పాటు మన్నికగా ఉంటుందనే అంశంపై ప్రస్తుతం పరిశోధనలు చేపట్టాం.

– ఆచార్య సి.శశిధర్, సహజ రబ్బరు మిశ్రమ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, సివిల్ ఇంజినీరింగ్ విభాగం, జేఎన్‌టీయూ(ఏ)

రహదారుల ఇంజినీరింగ్‌లో కీలక మలుపు

ట్రాన్స్‌పోర్ట్ ఇంజినీరింగ్ (రహదారుల)లో రబ్బరు రోడ్లు కీలకంగా మారనున్నాయి. పూర్తిగా తారును వినియోగించి రోడ్ల నిర్మాణం చేపడితే వచ్చే వ్యయం కంటే రబ్బరు మోడిఫైడ్ తారుతో సగానికి పైగా వ్యయం తగ్గుతుందని ప్రయోగాల ద్వారా నిర్ధారణ అయింది. ఈ క్రమంలో తాజా ప్రయోగం విజయవంతమైతే రోడ్ల స్వరూపమే మారిపోనుంది. ఈ క్రమంలో తారు–సహజ రబ్బరు మిశ్రమానికి ప్రాధాన్యత ఏర్పడింది.

యువకుడి అనుమానాస్పద మృతి

విడపనకల్లు: మండలంలోని వి.కొత్తకోటలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు... వి.కొత్తకోటకు చెందిన గొల్ల చిన్న భీమన్న, గాదిలింగమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. వీరు ముగ్గురూ చెవిటి, మూగతో బాధపడుతున్నారు. ఈ లోపం కారణంగా వారు ఇతరులతో ఎవ్వరితోనూ కలవకుండా ముక్తసరిగా ఉంటూ వచ్చారు. పెద్ద కుమార్తెకు పెళ్లైన తర్వాత కొంత కాలం కాపురం సజావుగా సాగింది. అనంతరం భర్త వదిలేయడంతో ఆమె పుట్టింట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం రెండో కుమార్తె రంగమ్మకు కర్నూలు జిల్లా ఆలూరు మండలం మనేకుర్తికి చెందిన గొల్ల రమేష్ (26)తో వివాహమైంది. పెళ్లి తర్వాత ఇంటి బాధ్యతలు చూసుకుంటూ రమేష్ వి.కొత్తకోటలోనే స్థిరపడ్డాడు. భార్యతో కలసి గ్రామంలోనే వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి తమ పొలంలోనే చెట్టుకు డ్రిప్ వైర్‌తో ఉరి వేసుకుని మృతి చెందాడు. అయితే రమేష్‌కు ఎలాంటి వ్యసనాలు, అప్పులు లేవని, ఆత్మహత్య చేసుకునేంత పిరికి వాడు కాదని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. రమేష్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం దుకాణానికి కన్నం



ప్రభుత్వ మద్యం దుకాణానికి వేసిన కన్నం

కూడేరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ వైన్ షాపులో దుండగులు చొరబడి విలువైన పరికరాలను అపహరించుకెళ్లారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు... మంగళవారం రాత్రి వ్యాపార లావాదేవీలు ముగించుకొని మద్యం దుకాణానికి తాళం వేసి సిబ్బంది ఇళ్లకు వెళ్లిపోయారు. అర్ధరాత్రి దాటిన తర్వాత దుకాణానికి ఎడమ వైపు గోడకు కన్నం వేసి దుండగులు లోపలకు చొరబడ్డారు. మద్యం బాటిళ్లు, నగదు ఇతరత్రాలను తాకకుండా కేవలం సీసీకెమెరాలు, కంప్యూటర్ సీపీఓ, చలానాలు అపహరించుకెళ్లారు. ఇదే విషయంపై గురువారం కూడేరు పోలీసులకు ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ పురుషోత్తం ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బీటర్ల అరెస్ట్

- రూ.12.06 లక్షలు స్వాధీనం



నిందితులను అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ వెంకట శివారెడ్డి

రాప్తాడు: మండలంలోని చిన్మయనగర్ అడ్డాగా మట్కా రాస్తున్న ఎనిమిది మంది బీటర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.12.06 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాప్తాడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డి వెల్లడించారు. ఈ నెల 3న చిన్మయనగర్ నివాసి అడబాల శంకరయ్య రాప్తాడు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, తమ ప్రాంతంలో మట్కా నిర్వహణపై పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న బీటర్లు అదే రోజు రాత్రి శంకరయ్య ఇంటిపై దాడి చేసి, చితకబాదారు. అతని వద్ద ఉన్న రూ.3 వేలు లాక్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరించి, వెళ్లారు. ఘటనకు సంబంధించి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్పీ అన్బురాజన్ ఆదేశాలతో నాలుగు బృందాలుగా ఏర్పడి బీటర్ల కోసం గాలింపు చేపట్టారు. పక్కా సమాచారంతో గురువారం మధ్యాహ్నం రాప్తాడు సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఓ హోటల్ వెనుక సమావేశమైన 8 మంది బీటర్లను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.12.06 లక్షలు, ఏడు సెల్‌ఫోన్లు, మట్కా పట్టీలు, పెన్నులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో బెంగళూరులో ప్రస్తుతం నివాసముంటున్న అనంతపురంలోని విద్యుత్‌నగర్‌కు చెందిన కనిగిని వెంకటేష్, పెన్నార్ భవన్ సమీపంలోని అనంత సాగర్ కాలనీకి చెందిన సుబ్రహ్మణ్యం ఆచారి, టి.ఆంజనేయులు, అరవిందనగర్‌కు చెందిన పనరాసు కార్తీ, ఆత్మకూరు నివాసి పాలమసి అక్కమ్మ, మజ్జిగ అశోక్, రాప్తాడు మండలం కళాకారుల కాలనీకి చెందిన పూజారి గోపాల్, గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్‌ఎస్‌కు చెందిన షేక్ బడేసాహెబ్ ఉన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. బీటర్ల అరెస్ట్‌లో చొరవ చూపిన ఇటుకులపల్లి సీఐ నరేంద్రరెడ్డి, రాప్తాడు ఎస్‌ఐ పి.వై.ఆంజనేయులు, సిబ్బందిని ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేద్దాం



పార్టీ మండల అధ్యక్షులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న పైలా నరసింహయ్య

- వైఎస్సార్‌సీపీ మండల నూతన అధ్యక్షులకు జిల్లా అధ్యక్షుడు పైలా పిలుపు

అనంతపురం కార్పొరేషన్: అంకితభావంతో పార్టీ అభ్యున్నతికి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అధిష్టానం సరైన గుర్తింపునిస్తోందని, ఈ నేపథ్యంలో కింది స్థాయి నుంచి పార్టీను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని నూతనంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులుగా ఎంపికైన వారికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు పార్టీ మండలాధ్యక్షులను ఏర్పాటు చేస్తూ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. గురువారం జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అధ్యక్షుడు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో మండలాధ్యక్షుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా.. పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మండలంలో ప్రతి ఒక్కరినీ సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈ నెల 11 నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకూ ఏపీకు జగనే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిధిలోని ఓ ప్రాంతంలో పార్టీ జెండావిష్కరణతో పాటు ఇంటింటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్ పాలనపై చైతన్యం తీసుకురావాలన్నారు. ఆయా మండలాల్లో జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు తదితరులను కలుపుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన అక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతపురంలోని సప్తగిరి సర్కిల్‌లో ఈ నెల 8న జరిగే ధర్మ సంకల్ప సభను విజయవంతం చేయాలని కోరారు. న్యాయం మీరే చెప్పాలి కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకూ ర్యాలీ ఉంటుందని, అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు.

గడువులోపు నిర్మాణాలన్నీ పూర్తి చేయాలి



సమీక్షిస్తున్న చీఫ్ ఇంజినీర్ అమరనాథరెడ్డి

అనంతపురం సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న సచివాలయాలు, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర భవన నిర్మాణాలను గడువు లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజినీర్లను ఆ శాఖ చీఫ్ ఇంజినీర్ అమరనాథరెడ్డి ఆదేశించారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో చేపట్టిన ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, నాడు – నేడు పనులపై అనంతపురంలోని పంచాయతీరాజ్ శాఖ రీజనల్ కార్యాలయంలో చెందిన ఇంజినీరింగ్ అధికారులతో గురువారం సాయంత్రం 4 నుంచి రాత్రి 7 గంటల వరకూ ఆయన సమీక్షించారు. భవన నిర్మాణాల పురోగతిలో 90 శాతం ప్రగతితో ముందు వరుసలో ఉన్న శింగనమల సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాచంరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఆయన అభినందించారు. గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు హెల్త్ క్లినిక్, ఆర్‌బీకే భవన నిర్మాణాల్లో రాయలసీమ జిల్లాల్లోనే శింగనమల నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవడంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్లు యమ్మాని భాగ్యరాజ్ (అనంతపురం), గోపాల్‌రెడ్డి (శ్రీసత్యసాయి జిల్లా), ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ప్రసాద్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఆర్.భాస్కర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ మట్కా నిర్వాహకులు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదు చూపుతున్న పోలీసులు

అనంతపురం క్రైం: మట్కా రాస్తున్న 13 మందిని అనంతపురం వన్‌టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి, రూ.5,84,500 నగదు, 11 సెల్‌ఫోన్లు, మట్కా పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను సీఐ రెడ్డప్ప వెల్లడించారు. పట్టుబడిన వారిలో శనివారపు గోవర్ధనరెడ్డి అలియాస్ గోపి, పడిగప్ప అలియాస్ ఎర్రిస్వామి, బాసి ఆదినారాయణ, మండల శివయ్య, బుల్లె ఉదయ్‌కుమార్, పఠాన్ బాబాఫకృద్దీన్, కొత్తింటి రామచంద్ర, సాకే సుబ్రహ్మణ్యం, చాకలి చలపతి, కుందుర్పి రవికుమార్, తలారి శివ, రాప్తాడు అంజి, వడ్డే రామాంజనేయులు ఉన్నారు. వీరిలో శనివారపు గోవర్ధన రెడ్డి, బాసి ఆదినారాయణ, చాకలి చలపతి ముఖ్యమైన వారు. దశాబ్దాలుగా వీరు మట్కా నిర్వహణను వృత్తిగా చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పలుమార్లు పోలీసులకు పట్టుబడ్డారు. అయినా వీరిలో మార్పు రాలేదు. ఏకంగా కంపెనీనే నిర్వహిస్తూ కొందరి అవసరాలను ఆసరాగా తీసుకుని బీటర్లుగా మార్చి మట్కా సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఈ క్రమంలో పోలీసు కేసులకు భయపడి మట్కాకు దూరమవుతున్న బీటర్లను బెదిరించి, బలవంతంగా మళ్లీ ఊబిలోకి లాగినట్లుగా విచారణలో వెల్లడైంది. మట్కా చీటీలు రాయని వారి నుంచి రూ.49వేలు డబ్బు లాక్కొని, తిరిగి వారు మట్కా నిర్వహణకు సహకరిస్తే ఆ డబ్బు ఇస్తామని నమ్మించినట్లుగా తెలిసింది. మట్కా బీటర్ల అరెస్ట్‌లో చొరవ చూపిన సీఐ రెడ్డప్ప, సిబ్బందిని ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

దారి దోపిడీ దొంగల అరెస్ట్

- సినీ ఫక్కీలో దోపిడీ
- డయల్ 100కు కాల్ చేసిన బాధితులు
- రెండు గంటల వ్యవధిలోనే నిందితుల అరెస్ట్



నిందితులను చూపుతున్న పోలీసులు

కళ్యాణదుర్గం రూరల్: దారి దోపిడీకి పాల్పడి ఉడాయించిన దుండగులను కేవలం గంటల వ్యవధిలోనే పోలీసులు ఛేదించారు. ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను డీఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. కళ్యాణదుర్గం మండలం హులికల్లు సమీపంలో బళ్లారి జాతీయ రహదారిపై గురువారం వేకువజాము 2.30 గంటలకు రెండు లారీలను ముగ్గురు యువకులు అడ్డుకుని అద్దాలను ధ్వంసం చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారు. అనంతరం లారీ డ్రైవర్ల నుంచి రూ.3,120 నగదు లాక్కొని ఉడాయించారు. దాడి సమయంలో ఓ లారీ డ్రైవర్ వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి, సమాచారం అందించడంతో ఆగమేఘాలపై కళ్యాణదుర్గం పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాధిత డ్రైవర్ ధనుంజయ నుంచి విషయం తెలుసుకుని రెండు గంటల వ్యవధిలోనే నిందితులను గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన పాలడుగు విష్ణువర్ధన్, తోలుచూరి భరత్, మాల తేజ ఉన్నారు. నిందితుల నుంచి రూ.3,120 నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుల అరెస్ట్‌లో చొరవ చూపిన కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ సీఐ యుగంధర్, ఎస్‌ఐ సుధాకర్, సిబ్బంది కృష్ణారెడ్డి, సురేంద్ర, హెడ్ కానిస్టేబుల్ రవి, వెంకటేశ్వర్లును ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

వాడవాడలా 'ఆరోగ్య సురక్ష'

- జిల్లాలోని 32 ప్రాంతాల్లో కార్యక్రమం



రాయదుర్గం మండలం మల్లాపురంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మందులు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం మెడికల్: ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జోరుగా సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా 32 ప్రాంతాల్లో గురువారం వైద్య శిబిరాలను నిర్వహించారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో దాదాపు 6,017 మంది ఓపీకి రాగా ఇందులో 260 మందిని జిల్లా ఆస్పత్రి, ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రెఫర్ చేశారు. రోగులకు 128 మంది స్పెషలిస్టు వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది సేవలందించారు. అనంతపురంలోని మారుతీనగర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, కలెక్టర్ గౌతమి, మేయర్ వసీం, డీఎంహెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇలాంటి ఆలోచన చేయలేదని, ప్రజారోగ్యానికి సీఎం వైఎస్ జగన్ ఇస్తున్న ప్రాధాన్యత చాలా గొప్పగా ఉందని కొనియాడారు. గుంతకల్లులోని అంబేడ్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామంలో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు. కాగా, జిల్లాలోని 25 ప్రాంతాల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని డీఎంహెచ్‌ఓ డాక్టర్ భ్రమరాంబదేవి వెల్లడించారు.

రాణించిన యోగానంద



114 పరుగులు చేసిన బ్యాటర్ యోగానంద

కడప స్పోర్ట్స్: కడప నగరంలో నిర్వహిస్తున్న ఏసీఏ అండర్–23 అంతర్ జిల్లాల మల్టీడేస్ క్రికెట్ టోర్నీలో అనంతపురం జట్టు క్రీడాకారుడు యోగానంద రాణించాడు. కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో 168 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన చిత్తూరు జట్టు 44.2 ఓవర్లలో 182 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని తేజారెడ్డి 65 పరుగులు చేశాడు. అనంత బౌలర్లు మల్లికార్జున 4, కమిల్ 4 వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అనంతపురం జట్టు 65 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసి విజయం సాధించింది. జట్టులోని బి. యోగానంద 114 పరుగులు, అర్జున్ టెండూల్కర్ 73, దత్తారెడ్డి 70 పరుగులు చేశారు. కాగా చిత్తూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 243 పరుగులు చేయగా, అనంతపురం జట్టు 139 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనంతపురం జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

బాస్కెట్‌బాల్ చాంపియన్ 'అనంత'



హిమవర్షితకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

అనంతపురం: గత నెల 29 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన అంతర జిల్లాల సీనియర్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో జిల్లాజట్టులో ప్రాతినిథ్యం వహించిన భాష్యం పాఠశాల 9వ తరగతి విద్యార్థిని చిలమకూరి హిమవర్షిత అద్భుతంగా రాణించి బంగారు పతకాన్ని సాధించింది. దీంతో ఆమెను ఆ పాఠశాల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతురావు, రవికుమార్, షకీలా, మీనాక్షి, పీఈటీ ఆలీషా, శిరీష తదితరులు గురువారం ప్రత్యేకంగా అభినందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

B.Sc. (నర్సింగ్) అడ్మిషన్స్

B.Sc (Nursing) లో చేరడానికి Web Options (కాలేజీల ఎంపిక) మొదలైంది. AP EAPCET లో ర్యాంకు వచ్చిన స్టూడెంట్స్‌కి అవకాశం. సంప్ర : జి. మురళీ, సెల్ : 9030661651, ATP. [A-2739]

PARAMEDICAL

B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1948]

REAL ESTATE

షాప్స్ అమ్మబడును

ATP, KLD రోడ్‌లో ఉన్న పాండ ఫ్యామిలీ రెస్టారెంట్ మరియు వందన శారీస్ & కిడ్స్‌వేర్ షాప్ అమ్మబడును. సెల్ : 9030309695, 9866012861. [A-776907]

SERVICES

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521 [B-2416]

WANTED

INCOME TAX - అకౌంట్స్ + TALLY అభ్యర్థులు (M/F) కావలెను. Q : డిగ్రీ, అనంతపురము టౌన్, 1వ రోడ్డు, పొట్టి శ్రీరాములు స్కూల్ దగ్గర, 9848524061. [A-776906]

SSC / ఇంటర్ (పాస్/ఫెయిల్) అయి ఖాళీగా వున్న 28 మంది స్త్రీ/పులకు మా కంపెనీలో ఉద్యోగాలు. జీతం : 14000+బోనస్ 6000 +ఫ్రీరూం. సంప్ర : సాయినగర్, 1వ క్రాస్, అనంతపురము. సెల్: 9701864175. [A-7333]

SBI LIFE INSURANCE నందు Part / Full Time Advisors నియామకాలు జరుగుచున్నవి. నెలకు 25000 వరకు సంపాదించుకొనె అవకాశం కలదు.అర్హత:10th Pass, 18 సం॥ నిండినవారు ఆసక్తికలవారు సంప్ర: సెల్: 9182944582. [A-7334]

కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు, ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కావలెను. Sal: 14-20K వసతి + భోజనం, విజయవాడ ✆ 91608 35559, 78158 35561 [B-385]

ప్రముఖ MNC కంపెనీ కి ఫీల్డ్ వర్కర్స్ యువతీ, యువకులు కావలెను. Q: 10th Pass, above, S: 15,000+ ఉచిత వసతి, Two Wheeler Compalsary, 9391668457. [T-2228]

మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221757]

ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్‌గా అమ్మాయిలు మాత్రమే కావలెను. తాడిపత్రి నందు మాత్రమే. సంప్ర. 9848005972. [A-776908]

SBI లైఫ్ ఇన్సూరెన్స్ నందు 10th, ఇంటర్ పాసై 25 సం. పైబడిన యువతి, యువకులు అడ్వయిజర్లుగా కావలెను, నెలకు కనీస ఆదాయం 25,000. సంప్ర. 6281812221. [A-776910]

OPPOERTUNITY FOR MALE MANAGERS WITH GOOD IN NATURALS, SAI NAGAR, ANANTAPUR. CONT: 8096000222. [C-776993]

టెలికాం/ సాఫ్ట్‌వేర్/ బ్యాంకింగ్‌లో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు ఆఫీస్ స్టాఫ్ కావలెను. Q:10th, డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం.90106 31255 [G-7728]

సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 8hrs ॥ డ్యూటీ, వీక్లీ ఆఫ్, PF+ESI సౌకర్యం కలదు. మంచి జీతం బోనస్. అనంతపూర్. Ph: 7013730900/ 9246543129 [H-793455]

జాబ్ గ్యారెంటీ మహిళలకు మా కంపెనీలో ఉచిత రూం+భోజనం ఇచ్చి జాబ్ ఇవ్వబడును. జీతం: 20,000/- వరకు ఏజెంట్స్ (1 మనిషికి: 5000/- కమీషన్) Ph: 9966310431 [H-793357]

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం:18K. Ph:9640468899/ 9640258899 [HA-189338]

నోబుల్ హెల్త్‌కేర్ సర్వీసెస్ అనంతపురము నందు వృద్ధులు, బెడ్ రిడన్ పేషెంట్స్ పక్షవాతం పేషెంట్స్, బేబీ కేర్, కేర్ టేకర్స్ 24 గంటలు పనిచేయుటకు ఓర్పుగల ఆయాలు, నర్సులు ఆడ మరియు మగ కావలెను. వారికి ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత భోజనము వసతి సదుపాయం కలదు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 9441018078, 6301341831. [A-7332]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి డివిజన్ 1వ అంతస్తు, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణములో, జె.ఎన్.టి.యు రోడ్, అనంతపురం. Ph.No.8297467436
టెండర్ నోటీసు (బాక్స్ టెండర్) నం.1 / ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి/ఎ.టి.పి./2023-24/ తేదీ. 05-10-2023
అనంతపురము ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో గల 2, 3 మరియు 4 నెంబర్ షాపులను వ్యాపారములు నడుపుకొనుటకు అద్దె ప్రాతిపదికన ఇవ్వడానికి బాక్స్ టెండర్లు పిలవడమైనది. మిగతా వివరములకు ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి డివిజన్ కార్యాలయము నందు పనివేళల్లో సంప్రదించగలరు.
టెండర్ షెడ్యూల్ 07-10-2023 నుండి 20-10-2023 వరకు జారీచేయబడును
Sd/- కార్యనిర్వాహక ఇంజినీర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము : అనంతపురము
బుడ్డప్ప నగర్, అనంతపురము, ఫోన్.08554-275140, e-mail: dmatp@apscsc.gov.in, సెల్:7702003532
అర్.సి.నెం. PDS/Seized Rice/9/2022-23 బహిరంగ వేలము ప్రకటన తేది : 05-10-2023.
అనంతపురము జిల్లా లోని 10 మండల స్టాక్ పాయింట్ల నందు నిల్వ ఉన్న సుమారు 1605.74 క్వింటాళ్ళు సీజ్ చేయబడిన బియ్యమునకు సంబంధించి బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించిన ప్రకారము ఈ క్రింద తెలుపబడిన మండలస్థాయి గోదాములనందు గల బియ్యమును బహిరంగ వేలము జరుపబడును.
స్టాక్ పాయింట్ పేరు మరియు బియ్యము స్టాకు: 1. ఆత్మకూరు-133 క్వింటాళ్ళు,2.ఉరవకొండ-184.81 క్వింటాళ్ళు,3. గుత్తి - 30.70 క్వింటాళ్ళు,4. గుంతకల్ - 598.30 క్వింటాళ్ళు, 5. కళ్యాణదుర్గం - 12.00 క్వింటాళ్ళు, 6. కంబదూర్-38.90 క్వింటాళ్ళు, 7. కణేకల్-46.50 క్వింటాళ్ళు, 8. రాప్తాడు-225.17 క్వింటాళ్ళు, 9. శింగనమల - 34.02 క్వింటాళ్ళు, 10. తాడిపత్రి - 301.34 క్వింటాళ్ళు.
వేలము జరుగు ప్రదేశం : జిల్లా మేనేజర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వారి కార్యాలయము, మొదటి అంతస్తు, బుడ్డప్ప నగర్, అనంతపురము. తేది : 11-10-2023, సమయం : సాయంత్రం 4-00 గంటలకు.
నిబంధనలు : 1) బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు ముందుగా ధరావత్తు రూ.1,00,000/- లు డి.డి రూపములో జిల్లా పౌర సరఫరాల అధికారి, అనంతపురము వారి పేరున చెల్లించి 11-10-2023, మధ్యాహ్నము 1.00 గంటలోపు అఫిడవిట్ సమర్పించవలెను. 2) కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంటు వారి లైసెన్స్ ఉన్న ట్రేడర్ / రైస్ మిల్లర్ అయి ఉండవలెను 3) వేలము ముగిసిన అనంతరం, (Unsuccessful Bidder) కు డి.డి తిరిగి ఇవ్వబడును. 4) బహిరంగ వేలములో ఎక్కువ పాట పాడి అర్హత పొందిన వారికి బియ్యమును స్వాధీన పరచుట అనేది కలెక్టరు (పౌరసరఫరాలు), అనంతపురము వారి ఉత్తర్వులకు లోబడి ఉండును. 5) కలెక్టరు (పౌరసరఫరాలు), అనంతపురము వారి నుండి ఉత్తర్వులు వచ్చిన 5 రోజుల లోపల పాటకు సంబంధించిన మొత్తం పైకము చెల్లించి బియ్యము స్వాధీనము చేసుకొనుటకు ఉత్తర్వులు పొందవలయును.6) వేలము వేయు బియ్యమును కార్యాలయము పని దినములలో వేలము జరుపుటకు ముందురోజు లోపు దానిని నిల్వ వుంచిన ప్రదేశము అనగా పైన కనపరచిన మండల స్థాయి గోదాముల నందు పరిశీలించుకొనుటకు అనుమతించబడును. 7) బహిరంగ వేలంలో ఎక్కువ వేలము పాడిన ట్రేడర్ / రైస్ మిల్లర్ వారు, రవాణా మరియు హమాలి ఖర్చులను వారే భరించి 10 మండల స్టాక్ పాయింట్ల నుండి కలెక్టరు (పౌరసరఫరాలు)వారు రిలీజ్ ఆర్డర్ ఇచ్చిన తేదీ నుండి10 దినముల లోపల తీసుకొని వెళ్ళవలసి వుంటుంది.8) విజయవంతమైన వేలందారుడు కలెక్టరు (పౌరసరఫరాలు) రిలీజు ఆర్డరు తేదీ నుండి 10 దినములలోపు బియ్యము dispose/ utilize పూర్తి కావించవలయును.9) పి.డి.యస్ బియ్యమును దుర్వినియోగము చేయకుండా/ రీ సైక్లింగ్ చేయకుండా పూర్తిగా నిఘా వుంచబడుతుంది. 10) 6-A కేసులలో ప్రతివాదులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నమోదు అయినవారు కానీ వారి ఫర్మ్ కానీ ఈ వేలము పాటలో పాల్గొనుటకు అనర్హులు. 11) ఈ టెండరును ఆమోదించుటకు గానీ తిరస్కరించుటకు గానీ మరియు వేలము పాట ద్వారా పొందిన బియ్యము dispose/ utilize నందు ఉత్తర్వులు ఇచ్చు సర్వ హక్కులు కలెక్టరు (పౌరసరఫరాలు) వారికి కలవు.
జిల్లా : సం/- కేతన్ గార్గ్, ఐ.ఏ.యస్, కలెక్టరు (పౌరసరఫరాలు), అనంతపురము.

క్లుప్తంగా

ఎస్పీని కలసిన అహుడా చైర్మన్



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు

అనంతపురం క్రైం : అనంతపురం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

15 నుంచి దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలు



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్: ఈనెల 15 నుంచి 23 వరకు దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నట్లు ఈవో రమేష్ బాబు తెలిపారు. స్థానిక మొదటిరోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో జరగనున్న దసరా ఉత్సవాల కరపత్రాలను, పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈవో రమేష్ బాబు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సురేష్, వెంకటస్వామి, తిమ్మారెడ్డి, సుబ్రమణ్యం తదితరులు మాట్లాడుతూ పదిరోజుల పాటు వేడుకలు ఘనంగా సాగుతాయని, సంప్రదాయరీతిలో అమ్మవారి అలంకరణలు ఉంటాయన్నారు.

7న విశ్వరూప మహా పాదయాత్ర



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం టవర్‌క్లాక్: ఈనెల 7న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్ కోరారు. గురువారం పాదయాత్ర పోస్టర్లను కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగాధర్, జిల్లా అధ్యక్షుడు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నగర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా కోశాధికారి పుల్లన్న, నగర కార్యదర్శి నారాయణ స్వామి, బండారు రాముడు, రామన్న, శంకర్ నారాయణ, నరసింహులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

అనంతపురం ఎడ్యుకేషన్: ప్రభుత్వ ఐటీఐ కళాశాల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా అఖిల్, అధ్యక్షుడిగా నవీన్, బాలికల కమిటీ కన్వీనర్‌గా రేణుకాబాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతపురం ఎస్ఎఫ్ఐ నగర నాయకులు శివ, జిల్లా ఉపాధ్యక్షుడు తరిమెల గిరి, సిద్ధు మాట్లాడుతూ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ల్యాబ్‌ల కొరత ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రవీణ్, సాంబ, శ్రీధర్, మహమ్మద్, స్వాతి, సుస్మిత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

ఆత్మకూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ హేమలత చేతుల మీదుగా అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం యూని ఫాం పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య మాట్లాడుతూ మండలంలోని 32 మందికి ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫాం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఘునాథ్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల నిరాదరణ



వృద్ధుడు ఆదినారాయణప్ప(కుడి నుంచి రెండో వ్యక్తి)తో హెల్ప్ సొసైటీ పదాధికారులు

పావగడ: కుటుంబ సభ్యుల ఆదరణ లేక భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న 70 ఏళ్ల వృద్ధుడిని స్థానిక హెల్ప్ సొసైటీ పదాధికారులు అక్కున చేర్చుకొని వృద్ధాశ్రమానికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని కమలానగర్‌కు చెందిన ఆదినారాయణప్పకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య మృతి చెందిన తర్వాత ఆదినారాయణప్పను కుటుంబ సభ్యులు పట్టించుకోలేదు. పిల్లలను పోషించి పెద్ద చేసి వారిని ఓ ఇంటివారిని చేసిన తనను విస్మరించడంతో తీవ్ర ఆవేదనకు గురైన ఆయన 8 నెలల క్రితం ఇల్లు వదిలి పావగడకు చేరుకున్నాడు. పట్టణంలో భిక్షాటన చేస్తూ బస్టాండులోనే తలదాచుకునేవాడు. స్థానిక హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశి కిరణ్, సంస్థ పదాధికారులు ఆదినారాయణప్ప దుస్థితిని గమనించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అతన్ని ఒప్పించి అనంతపురం కాట్నేకాలువ వద్ద ఉన్న కృష్ణారెడ్డి వృద్ధాశ్రమానికి గురువారం తరలించారు. వృద్ధుడిని ఆశ్రమానికి తరలించడంలో ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం మహిళా అధ్యక్షురాలు శశికళ చొరవ చూపింది.

అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి



పౌష్టికాహారస్టాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే అనంత



బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది

అనంతపురం మెడికల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని మారుతీనగర్‌లో ఉన్న కేశవ రెడ్డి స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ గౌతమితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. వివిధ దశల్లో రోగులకు స్పెషలిస్టు వైద్యులు, తదితర సిబ్బంది చేస్తున్న స్క్రీనింగ్, వైద్య పరీక్షలు, తదితర వాటిని వారు పర్యవేక్షించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ఆరోగ్య శ్రీ పథకం కింద 3,256 వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల 15 వరకు వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. జిల్లా కేంద్రంలో 42 ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు ఉన్నాయని తెలిపారు. 17 వైద్య కళాశాలలను అందుబాటులోకి తెస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

పేదలు ఖర్చు చేసుకోకూడదని..

ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ప్రజలు రూ.లక్షలు ఖర్చు చేసుకోకూడదని ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ గౌతమి పేర్కొన్నారు. ఇప్పటి వరకు నాలుగు సురక్ష క్యాంపులను నిర్వహించినట్లు తెలిపారు. గురువారం 32 క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత నెల 15 నుంచి ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి, ఏడు రకాల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అందులో సమస్యలున్న వారికి స్పెషలిస్టు వైద్యులైన గైనకాలజిస్టు, పీడియాట్రీషియన్, ఆప్తమాలజిస్టు, సర్జన్‌లతో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంపులను సక్రమంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపీడీఓ, తహసీల్దార్, నగరపాలక సంస్థ, మునిసిపాలిటీ కమిషనర్ల టీంలు, నోడల్ అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ భ్రమరాంబదేవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డీఐఓ డాక్టర్ యుగంధర్, ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అదనపు కమిషనర్ రమణారెడ్డి, నాయకులు అనంత చంద్రారెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, శ్రీదేవి, జేసీఎస్ కన్వీనర్లు చింతకుంట మధు, వీరా రామకృష్ణారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రాప్తాడు: హంపాపురంలో జెడ్పీహెచ్ఎస్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను పరిశీలించారు. ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఎంపీడీఓ సాల్మన్, ఈఓఆర్డీ నరసింహారెడ్డి, వైద్యాధికారి శివకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, వైఎస్సార్ సీపీ యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, సర్పంచు గొరవ లక్ష్మిదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు తలారి సింగారప్ప, గొరవ వెంకట నారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు స్పందన

ఆత్మకూరు: ముట్టాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ముట్టాల సచివాలయ పరిధిలోని పాపంపల్లి, గొరిదిండ్ల, గొరిదిండ్ల తండా గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీపీ హేమలత మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటి వద్దకే వచ్చి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 275 మందికి పరీక్షలు చేసి, 18 మందిని రెఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. తహసీల్దార్ షర్మిల, ఎంపీడీఓ రఘునాథ్, సర్పంచులు తిరుపాలమ్మ, నాగరత్నమ్మ, ఎంపీటీసీ చిట్టెమ్మ, వైస్ ఎంపీపీ విజయ్, జేసీఎ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసింహులు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాలపోతన్న, నాయకులు పాల్గొన్నారు.



రోగులకు చికిత్సలు అందిస్తున్న వైద్య సిబ్బంది



రాప్తాడు: రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి

బంగారు భవిష్యత్తుకు మళ్లీ జగనే సీఎం కావాలి



కనగానపల్లి సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



పాల్గొన్న సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, మహిళలు

- 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి'పై అవగాహన సదస్సు
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో 'ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. మొదట మండలంలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలకు ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలంటే కార్యక్రమంపై వీడియో చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత చంద్రబాబు పాలన, ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ఉన్న తేడా, ప్రజాభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కురుబలను దగా చేసింది పరిటాల కుటుంబమే: తమ స్వార్థ రాజకీయాల కోసం కురుబలను మోసం చేసి దగా చేసింది పరిటాల కుటుంబమేనని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో టీడీపీ నేత చంద్రబాబు రూ. కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడితే, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు విచారణ చేపట్టి, అందులో బాబు పాత్ర ఉందని తెలిసి ఆయన్ను జైలుకు పంపారన్నారు. స్కాంను కప్పిపుచ్చుకునేందుకు కోర్టు తీర్పులను అపహాస్యం చేసేలా పరిటాల సునీత, శ్రీరామ్, అనుచరులు గ్రామాల్లో వర్గకక్షలు రాజేసేలా ధర్నాలు, ర్యాలీలు చేస్తున్నారన్నారు. కురుబల రాజకీయ భవిష్యత్తు కోసం ఏరోజూ ఆలోచించని వారు ర్యాలీల్లో మాత్రం వారిని వాడుకుంటున్నారన్నారు. తహసీల్దార్ రమాదేవి, ఈఓఆర్డీ అనిల్‌కుమార్, ఎంపీపీ కుంపటి భాగ్య మ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, పలువురు మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రామగిరి: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆంధ్రాకు ఎందుకు జగన్ కావాలి అనే కార్యక్రమంపై వలంటీర్లు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాలు, ప్రాంతాలు, కులమతాలకు సమన్యాయం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని పేరూరు డ్యాంతోపాటు అన్ని చెరువులకు నీరందించినట్లు తెలిపారు. నసనకోట ముత్యాలమ్మ ఆలయాన్ని దేవదాయశాఖ పరిధిలోకి తీసుకురావడంతోపాటు త్వరలోనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో రామగిరి బంగారు గనులు ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పరిటాల కుటుంబ సభ్యులు రాబోవు ఎన్నికల్లో రాప్తాడు, పెనుకొండ, ధర్మవరం నియోజకవర్గాల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలో తేల్చుకోలేకపోతున్నారన్నారు. ఎంపీపీ కర్రెన్న, మండల కన్వీనర్ కర్రా హనుమంత రెడ్డి, జెడ్పీటీసీ నాగార్జున, సింగిల్‌విండో ప్రెసిడెంట్ ముత్యాలు, వైస్ ఎంపీపీ సంపత్‌కుమార్, సర్పంచు మీనుగ నాగరాజుతోపాటు నాయకులు నరసింహారెడ్డి, జనార్ధన్, వెంకటరెడ్డి, ఓబిరెడ్డి, రామాంజనేయులు, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ప్రొఫెసర్లకు సన్మానం



సెంట్రల్ లైబ్రరీలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్

అనంతపురం: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర ఉత్తమ ప్రొఫెసర్లు అయిన ప్రొఫెసర్ కే రాంగోపాల్, ప్రొఫెసర్ జీవీ రమణలను ఎస్ఎస్‌యూఐ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ యనుమల ప్రసాద్, సుధాకర్ రెడ్డి, డాక్టర్ నాగేష్, భాస్కర్, శ్రీలయ, నరసమ్మ, షర్మిల, శ్యామల పాల్గొన్నారు.

= అనంతపురం సెంట్రల్ లైబ్రరీలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమ పాల్గొన్నారు.

జిల్లాకు 1,966 మెట్రిక్ టన్నుల ఎరువులు

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాకు ఎరువుల ప్రణాళికలో భాగంగా గురువారం 1,966 మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చినట్లు ఏడీఏ ఎం.రవి తెలిపారు. స్థానిక ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్ రేక్ పాయింట్‌లో జిల్లాకు చేరిన ఎరువులను ఆయన పరిశీలించారు. 906.300 మెట్రిక్ టన్నులు యూరియా, 695.900 మెట్రిక్ టన్నులు డీఏపీ, 249.300 మెట్రిక్ టన్నులు 20–20–0–13 రకం కాంప్లెక్స్, 63.850 మెట్రిక్ టన్నులు సింగిల్ సూపర్ పాస్ఫేట్ ఎరువులు జిల్లాకు సరఫరా అయినట్లు తెలిపారు. కలెక్టర్, జేసీ, డీఏవో ఆదేశాల మేరకు ఆర్‌బీకేలు, సొసైటీలు, డీసీఎంఎస్, అలాగే ప్రైవేట్ హోల్‌సేల్ డీలర్లకు సరఫరా చేస్తామన్నారు. మిగతావి మార్క్‌ఫెడ్, కంపెనీ గోదాముల్లో నిల్వ చేయనున్నట్లు తెలిపారు.

బండారు సత్యనారాయణను శిక్షించాలి



గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం టవర్‌క్లాక్: మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండారు సత్యానారాయణను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగుల కుంట నరేష్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టవర్‌క్లాక్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి రోజాకు బండారు సత్యనారాయణ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం నాల్గో పట్టణ పోలీసుస్టేషన్‌లో బండారు సత్యానారాయణపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు బయపరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నితిన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రేనాటి నాగేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జునరెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6న కొల్హాపూర్ లక్ష్మీదేవి పూజలు

అనంతపురం కల్చరల్: నగరంలోని హెచ్చెల్సీకాలనీలో కొలువైన వలీస్వామి ఆశ్రమ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ కొల్హాపూర్ లక్ష్మీదేవి మండల పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విజయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అమ్మవారి విగ్రహం, నాగుల ప్రతిష్టలు జరిగి 41 రోజులు అయినందున వేదపండితులు సుంకేశుల సత్యనారాయణ నేతృత్వంలో ఉదయం వివిధ హోమాలు, అభిషేకాలు, మహాప్రసాద వితరణ ఉంటుందన్నారు.

టౌన్ బ్యాంక్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

గుత్తి: స్థానిక కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌లో గురువారం ఎన్నికల అధికారి బండి సత్యనారాయణ రెడ్డి బ్యాంకు ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. 25న నామినేషన్ స్వీకరణ, 26న స్క్రూట్నీ(పరిశీలన), 27న ఉప సంహరణ, నవంబర్ 5న పోలింగ్, అదే రోజు కౌంటింగ్ ఉంటాయని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, ఉపాధ్యక్షులు కృష్ణ, ఎంపీ మహేష్ కుమార్, సీఈఓ మహేశ్వర ప్రసాద్, డైరెక్టర్లు వీరన్న, మాబు, బాబు, వెంకటేష్(హోటల్ వెంకీ), రాము పాల్గొన్నారు.

సెరాలజీ పరీక్ష కేంద్రం ప్రారంభం



సెరాలజీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని క్యాజువాలిటీపై ఫ్లోర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సెరాలజీ సెంటర్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు గురువారం ప్రారంభించారు. అనంతరం సూపరింటెండెంట్ విలేకరులతో మాట్లాడారు. గతంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో సెరాలజీకి సంబంధించిన హెచ్ఐవీ, హెపటైటీస్ బీ, సీ, డెంగీ, టైఫాయిడ్, రొమటైట్ ఆర్థరైటీస్ తదితర పరీక్షలు చేసేవారన్నారు. ఇప్పుడు సర్వజనాస్పత్రిలోనే ఆ సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, అసిస్టెంట్ ఆర్ఎంఓ డాక్టర్ అభిషేక్, మైక్రో బయాలజీ హెచ్ఓడీ డాక్టర్ శాంతి రెడ్డి, వైద్యులు డాక్టర్ హైమావతి, డాక్టర్ సరోజ, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అసభ్యకర పోస్టులపై చర్యలు తీసుకోండి



ఫిర్యాదు చేస్తున్న సోషల్ మీడియా సభ్యులు

అనంతపురం క్రైం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి రోజాపై సోషల్‌మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌సీపీ మీడియా అధ్యక్షుడు నరేంద్రనాథరెడ్డి నాల్గో పట్టణ పోలీసులను గురువారం కోరారు. పోస్టులు పెట్టిన ఇన్‌స్టాగ్రాం ఖాతాల వివరాలను అందజేశారు. అనంతరం నరేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అసభ్యకర పోస్టులు పెట్టి పైశాచికానందాన్ని పొందుతున్నారన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని వారు పోస్టులు పెడుతున్నారన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో అనంతపురం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనరు గోళ్ల శ్రావణ్‌రెడ్డి, శ్రీదేవి, కృష్ణవేణి, సాయి, ప్రవల్లిక, రాజు, జిలాన్, నరసింహ, అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని చితకబాదిన టీచరు



వాతలు చూపుతున్న విద్యార్థి గోపేష్

అనంతపురం ఎడ్యుకేషన్: నగరంలో 3వ డివిజన్ పరిధి తారకరామకొట్టాలులోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి విద్యార్థిపై టీచరు చితకబాదడంతో వీపుపై వాతలు పడ్డాయి. ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకోగా, గురువారం వెలుగులోకొచ్చింది. వివరాలు.. మూడో తరగతి విద్యార్థి గోపేష్ అల్లరి చేస్తున్నాడనే సాకుతో టీచరు భాగ్యలక్ష్మి బెత్తంతో వీపుపై కొట్టింది. ఇంటికెళ్లిన విద్యార్థి.. తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో గురువారం ఉదయం పాఠశాల వద్దకు వచ్చి టీచర్లను నిలదీశారు. సమాచారం అందుకున్న ఎంఈఓ వెంకటస్వామి జరిగిన ఘటనపై ఆరా తీశారు. బాధిత టీచరుకు మెమో జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసకుంటామని విద్యార్థి తండ్రికి హామీ ఇచ్చారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆందోళన...

ఏఐఎస్ఎఫ్ నాయకులు పాఠశాల వద్దకు చేరుకుని ఆందోళన చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లా డుతూ టీచరు భాగ్యలక్ష్మిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ సరిగా లేకపోయినా టీచరు భాగ్యలక్ష్మి దారుణంగా కొడుతోందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, వంశీ, నగర అధ్యక్షులు ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చందు, మంజు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్‌లో ముగిసిన ఆడిట్

అనంతపురం సిటీ: ఉమ్మడి అనంతపురం జిల్లా పంచాయతీరాజ్ శాఖలో మూడు రోజులుగా కొనసాగిన ఆడిటింగ్ గురువారం ముగిసింగి. విజయవాడలోని ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) కార్యాలయానికి చెందిన మురళీధర్ రావు (డీఈఈ), శ్రీనివాసరెడ్డి (ఏఈఈ), శ్రీనివాస రావు (ఎన్‌టీపీఏ), మోషెస్ బాబు (సూపరింటెండెంట్) బృందం ఉమ్మడి జిల్లాల్లోని ఎస్ఈ కార్యాలయాల్లో ఆడిటింగ్ నిర్వహించారు. ఎస్ఈలు యమ్మాని భాగ్యరాజ్, గోపాల్‌రెడ్డి సహకారంతో ప్రక్రియ పూర్తి చేశారు.

335 క్వింటాళ్ల సబ్సిడీ బియ్యం పట్టివేత



బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు

రాప్తాడు: చౌక బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి రామారావు తెలిపారు. నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన సుంకయ్య ఏపీ21 టీఈ 6488 అనే నంబరు గల లారీలో 640 ప్యాకెట్ల బియ్యం (335 క్వింటాళ్లు) బెంగళూరుకు తరలిస్తుండగా మరూరు టోల్ ప్లాజా వద్ద అధికారులు దాడి చేసి, పట్టుకున్నారు. డోన్ నుంచి బెంగుళూరు వైపు వెళ్లే లారీని ఆపి తనిఖీ చేయగా, అందులో 335 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు తెలిసింది. వీటికి సంబంధించి ఎలాంటి బిల్లులు, ఆధారాలు లేకపోవడంతో లారీతో పాటు పీడీఎస్ బియ్యం యాజమాని సుంకన్న, డ్రైవర్ కాంతారావు, క్లీనర్ సుబ్బరాయుడు, లారీ యాజమాని నరసమ్మపై రాప్తాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. స్టాకును రాప్తాడు మండల సీఎస్‌డీటీ జ్యోతికి అప్పగించారు.

ఎస్ఐ మెయిన్స్ వాయిదా వేయాలి

అనంతపురం అర్బన్: తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్ఐ మెయిన్స్ పరీక్షను రెండు నెలల పాటు వాయిదా వేయాలని కోరుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ (వీఆర్‌పీ)ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట అభ్యర్థులు ప్రదర్శన చేశారు. వీఆర్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు టీపీ రామన్న మాట్లాడుతూ ఎస్ఐ పోస్టులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించిన ఆరు నెలల తరువాత ఈవెంట్స్ నిర్వహించారన్నారు. మెయిన్స్‌కు గడువు తక్కువ ఉండడంతో పరీక్షలను ప్రభుత్వం రెండు నెలలు వాయిదా వేయా లని కోరారు. డీఆర్ఓ గాయత్రిదేవికి నాయకులు వినతి పత్రం అందించారు. నాయకులు వేమన్న, వంశీ, తేజేశ్వరరెడ్డి, మహేశ్, పాల్గొన్నారు.

నేడు 'ఆరోగ్య సురక్ష'

రాప్తాడు: మండల కేంద్రంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాల్మన్, వైద్యాధికారి శ్రావణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా! అనంతపురము జిల్లా మరియు టౌన్, ... డోర్ నెం. 1-2-945-3 లో ... [illegible]

షెడ్యూలు

[illegible]

టి. విశ్వనాథ్, అడ్వకేట్, అనంతపురము. Cell : 9440285641

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

అనంతపురము డివిజన్

9912220719, 9912220732, 9912220724, 9010223702, 9010567770, 9010588846, 9912220727